

# శ్రీ వశిష్ఠ గౌతమి పిరమిడ్ ధ్యాన మహా క్షేత్రము



**ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస**

## వశిష్ఠ గౌతమి పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్

రాజవరం (పేరవరం), ఆత్రేయపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్



## " రాజవరం - వశిష్ఠ గౌతమి మహా పిరమిడ్ "

అన్ని యోగాలలోనూ " ధ్యానయోగం " అత్యంత గొప్పది.
" ధ్యానం నిర్విషయం మనః " : " **ధ్యానం** " అంటే మనస్సును నిర్విషయం చేసుకోవడమే.

ఒకానొక సగటు మానవుడు, ఒకానొక " యోగి " గా, ఒకానొక " ఋషి " గా విరాజిల్లాలంటే ధ్యానయోగసాధన మరి తప్పనిసరి ! శరీరంతో తాదాత్మ్యం చెందినవాడే ఒకానొక సగటు మానవుడు ; ఆత్మచైతన్యంతో తాదాత్మ్యం చెందినవాడే ఒకానొక యోగి, ఒకానొక ఋషి.

" **ధ్యానం** " అన్న ప్రక్రియలో విశ్వమయప్రాణశక్తిని మనం అపారంగా గ్రహిస్తాము ; అయితే, " **పిరమిడ్ లో ధ్యానం** " చేసుకోవడం వలన మూడు రెట్లు అధికంగా విశ్వమయప్రాణశక్తిని గ్రహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అత్యంత త్వరితగతిన పొందగలుగుతాం ; మరి ఉదయం నుండి రాత్రి వరకు మన సకల దైనందిన పనులను మనం మరింత చక్కగా, సమర్థవంతంగా చేసుకోగలుగుతాం. " యోగః కర్మసు కౌశలం " అన్నది భగవద్గీత.

ఈ భూమి మీద అద్భుతమైన కట్టడం పిరమిడ్. అన్ని గ్రామాలలోనూ, పట్టణాలలోనూ అద్భుతమైన పిరమిడ్‌లు కట్టడానికి మరి ఆవిర్భవించినదే పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ! " **పిరమిడ్** " అన్నది - " **గోల్డెన్ యాంగిల్** " కలిగి ఉండటం వలన... విశ్వంలో ఉన్న అనంతమైన విశ్వమయప్రాణశక్తిని అపారంగా తీసుకోగలుగుతోంది. మనలోనే స్థితమై ఉన్న దైవాన్ని దర్శించే విధంగా ఒకప్పటి మహాత్ములు మహాశక్తి క్షేత్రాలైన పిరమిడ్స్‌ను మహోన్నతంగా నిర్మించారు. ఉదాహరణకు ఈజిప్ట్‌లోని " గిజా " పిరమిడ్స్.

ఇకపోతే " గోదావరి " ! ఈ పేరు వింటేనే మనస్సు పులకరిస్తుంది ! అనేక యుగాలుగా ఎంతోమంది యోగులకూ, ఋషులకూ కొలువైనది గోదావరి మహా జీవనదీ తీరం. ఎక్కడో నాసిక్‌లో పుట్టిన ఈ మహా జీవనది రెండు రాష్ట్రాల ప్రజలకు సకల శుభాలనూ ప్రసాదిస్తోంది ! ఆంధ్రరాష్ట్రంలోని ఉభయ గోదావరి జిల్లాలు తమ పేరులోనే " గోదావరి "ని ఇముడ్చుకున్నాయి. ఎప్పుడూ పచ్చటి పొలాలతో గలగలా ప్రవహించే పంట కాలువలతో నిండి ఉండే గోదావరి ఉభయ - గోదావరి జిల్లాల ప్రజలకు విడదీయరాని అనుబంధం ! అటువంటి పవిత్ర గోదావరి నదీ తీరాన " వశిష్ఠ గౌతమి నదీపాయల " నడుమ - సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిర్మించిన ధవళేశ్వరం బ్యారేజీకి దగ్గరలో - అత్యంత సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోంది " **శ్రీ వశిష్ఠ గౌతమి పిరమిడ్ ధ్యానమహాక్షేత్రం** ".

ఈ వశిష్ఠ గౌతమి పిరమిడ్ ధ్యానమహాక్షేత్ర నిర్మాణార్థం - విశ్వకళ్యాణంలో భాగంగా - ప్రపంచవ్యాప్త పిరమిడ్ ధ్యానకేంద్రాల వ్యవస్థాపకులు **బ్రహ్మర్షి పత్రీజీ** ఆశయాలకు అనుగుణంగా - నిరంతర ఉచిత ధ్యాన శిక్షణ మరి ఆధ్యాత్మిక, విజ్ఞాన విద్యను అందించే అనేకానేక కార్యక్రమాలను ఒక శాశ్వత ప్రాతిపదికన నిర్వహించే నిమిత్తం - " వశిష్ఠ గౌతమి పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ " ఏర్పాటు జరిగింది.



తూర్పుగోదావరి జిల్లా " ఆత్రేయపురం " మండలం " రాజవరం " గ్రామ పరిధిలో " పేరవరం " గ్రామ సమీపాన గోదావరి నది ఒడ్డున భారతదేశంలోనే అతి పెద్ద మూడో పిరమిడ్ ధ్యాన కేంద్రంగా... ఆంధ్రప్రాంతంలో మొట్టమొదటిసారిగా .. సుమారు ఐదు ఎకరాల సువిశాలమైన ప్రాంగణంలో .. ఆధ్యాత్మిక విజ్ఞాన జిజ్ఞాసువుల కోసం .. ధ్యానయోగసాధకుల కోసం .. ఈ మహా పిరమిడ్ రూపుదిద్దుకుంటోంది.

- 160' x 160' సైజులో మహా పిరమిడ్ యొక్క నిర్మాణం
- ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక గ్రంథాలయం
- సెమినార్లకు వీలైన ఆడిటోరియం
- ధ్యానులకు వసతి కొరకు డార్మెటరీలు
- అన్నదాన సదుపాయం
- క్యాంటీన్

*ప్రకృతిని మౌలికంగా సంరక్షించేందుకూ...*
*సమస్త మానవాళి యొక్క ఆరోగ్య పోషణకూ...*
*సమస్త మానవాళి యొక్క మానసిక ప్రశాంతతకూ...*
*సమస్త మానవాళి యొక్క ఆధ్యాత్మిక ఉన్నతికీ...*



ఓ దేవాలయంగా .. ఓ వైద్యాలయంగా .. ఓ విశ్వవిద్యాలయంగా .. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఒక గొప్ప వరంగా, ప్రతిష్టాత్మకమైన మహా కట్టడంగా వెల్లివిరయనున్నది ఈ " వశిష్ఠ గౌతమి మహా పిరమిడ్ " భవ్య-దివ్య-విశ్వశక్తిధామం.

## విజ్ఞప్తి

ఈ పిరమిడ్ నిర్మాణ మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ...
మీ హృదయపూర్వక సహాయ సహకారాలను కోరుతూ...
అవసరమైన ఆర్థిక వనరులను విశేషంగా అందించగలరని ఆశిస్తున్నాము.





మరిన్ని వివరాలకు

## వశిష్ఠ గౌతమి పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్

రాజవరం... (పేరవరం)... ఆత్రేయపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్


వైస్ ఛైర్మన్ : **S.V.P.K.H.G. కృష్ణంరాజు**
భీమవరం, సెల్ : 98489 55665

మేనేజింగ్ ట్రస్టీ : **జెట్టి లక్ష్మీరాణి**
రాజమండ్రి, సెల్ : 94916 85576

జనరల్ సెక్రెటరీ : **P.V. సత్యనారాయణ రాజు**
తణుకు, సెల్ : 99491 33274

ట్రెజరర్ : **D.V. రాఘవ రెడ్డి**
రావులపాలెం, సెల్ : 98952 43989

ట్రస్టీ : **ముళ్ళపూడి రామకృష్ణ రావు**
పేరవరం, సెల్ : 96522 32329

ట్రస్టీ : **గ్రంధి సాయిబాబా వరప్రసాద్**
తాడేపల్లిగూడెం, సెల్ : 99497 15588

ట్రస్టీ : **సలాది రామకృష్ణ**
కొత్తపేట, సెల్ : 81434 95999

ట్రస్టీ : **G.R.K. శంకర్ రెడ్డి**
రావులపాలెం, సెల్ :94413 31111

ట్రస్టీ : **నల్లమిల్లి అన్నపూర్ణ**
మండపేట, సెల్ : 92466 59985


**సమగ్ర పర్యవేక్షణ**


### డా॥ పెన్మెత్స బలరామ్ ప్రతాప్ కుమార్
పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్, ప॥గో॥ జిల్లా అధ్యక్షులు
ఆకివీడు, సెల్ : 94401 24253

### నల్లమిల్లి విజయభాస్కర రెడ్డి
పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్, తూ॥గో॥ జిల్లా అధ్యక్షులు
మండపేట, సెల్ : 98661 31735